జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శనివారం | 10 | జనవరి | 2026 ◆ పేజీలు : 5




## అందుబాటులో 10,942 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్

- - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- - యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి. ప్రజాజ్యోతి :** జిల్లాలో యాసంగి సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, ప్రస్తుతం మన జిల్లాలో 10 వేల 942 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటి వరకు రైతులకు 36 వేల 314 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు.యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఇంకో పార్టీకి భవిష్యత్తు ఉండదు



- మధిర అభివృద్ధి చెందితేనే భవిష్యత్ తరాలకు మంచిది.మధిర నగరం
- క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలి అనుకునే వారినే గెలిపించుకోవాలి
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** మధిర మున్సిపల్ కీలక నాయకుల ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో ఇంకో పార్టీ పుట్టేదే కాదు, మరో పార్టీకి భవిష్యత్తు ఉండేది కాదు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.శుక్రవారం ఆయన మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో కాంగ్రెస్ కీలక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఇతర పార్టీలు రెండు మూడు దశాబ్దాల క్రితం చేసిన ఐదు లక్షల పనిని మైకు దొరికిన ప్రతిసారి చెప్పుకుంటూ పోతారు, కానీ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారంలో వెనుకంజలో ఉండటం మూలం గా ఇబ్బంది ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మధిర

మిగతా 2 లో...



## అశ్వారావుపేట నుంచి రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయ పథకాల ప్రారంభం

- రైతు అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం – వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ – భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీ కరణ పథకం, ప్రకృతి సహజ వ్యవసాయ విధానాల అమలుకు అశ్వారావుపేటను కేంద్రంగా చేసుకొని శ్రీకారం చుట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ,సహకార మార్కెటింగ్,చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భారీ నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పథకాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతు మేళా, టీజీ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూసార పరీక్ష–ఆయిల్ పామ్ పత్రాల సమగ్ర పరిశీలనా ప్రయోగశాల, నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమాలను మంత్రులు ప్రారంభించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో బయో డైవర్సిటీ పార్కు ఏర్పాటు, రూ.5 కోట్లతో బాలికల వసతి గృహ నిర్మాణం, రూ.3 కోట్లతో 3 కిలోమీటర్ల బీటీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.వ్యవసాయ యంత్ర పరికరాలు,ఆధునిక సాంకేతిక సేద్య పద్ధతులు,ప్రకృతి వ్యవసాయం, యాంత్రీకరణ సామగ్రితో ఏర్పాటు చేసిన

మిగతా 2 లో...

## జనవరి 30 లోపు ఫౌండేషన్ కోర్సు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు సమర్పించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఫిబ్రవరి 8, 2026న ఫౌండేషన్ కోర్స్ ప్రవేశ పరీక్ష నిర్వహణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పద్ధతిలో 5 నెలల పాటు ఉచిత శిక్షణ అందించే ఫౌండేషనల్ కోర్సు ప్రవేశ పరీక్షకు ఆసక్తి గల అభ్యర్థులు జనవరి 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి భోజన వసతితో కూడిన 5 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును అర్హులైన 100 మంది అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు, మైనారిటీ లకు కలిపి 15 శాతం, ఓవరాల్ మహిళలకు 33.3 శాతం, దివ్యాంగులకు ఐదు శాతం చొప్పున రిజర్వేషన్ పాటించడం జరుగుతుందని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల లోపు ఉండాలని, అభ్యర్థులు డిగ్రీ ఉత్తీర్ణత

మిగతా 2 లో...

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- పెట్రోల్ బంక్ కు 100 మీటర్ల దూరంలో రోడ్డుపై బ్లింకర్స్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు
- రోడ్డు భద్రత ప్రమాణాలపై పెట్రోల్ బంక్ నిర్వాహకులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** రోడ్డుపై ప్రమాదాల నియంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత ప్రమాణాలపై శుక్రవారం పెట్రోల్ బంక్ నిర్వాహకులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల ఒక వ్యక్తి దురదృష్టవశాత్తు మరణించినా,వైకల్యం పొందినా

మిగతా 2 లో...

## కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పు కుంటూ పోతే ఇంకో పార్టీకి భవిష్యత్తు ఉండదు



(మొదటి పేజీ తరువాయి... )

నగరానికి వచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రతి నాయకుడు రోజు పదిమందికి వివరిస్తే చాలని సూచించారు. మధిర పట్టణం అభివృద్ధి చెందాలి క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంటేనే భవిష్యత్తు తరాలు బాగుపడతాయని ఆలోచించే వ్యక్తులను గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.మధిర పట్టణానికి కాంగ్రెస్ చేయని పని అంటూ లేదు అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్తు, చెరువులను టూరిజం పార్కులుగా తీర్చిదిద్దడం, డిగ్రీ, ఇంటర్, హై స్కూల్ విద్యాసంస్థలకు సొంత భవనాలు,అగ్రికల్చర్ పాలిటెక్నిక్,జనరల్ పాలిటెక్నిక్, ఐటిఐ ని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ గా మార్చడం,బస్టాండ్,ట్రెజరీ,బ్యాంకులను తీసుకురావడం వంటి గొప్ప పనులు చేసాం ఇవి మున్సిపాలిటీలోని ఓటర్లకు వివరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక మంచి ఇల్లు కట్టాలి అనుకున్నప్పుడు మొదట సిమెంటు, కంకర, ఇటుకలు ఎక్కడపడితే అక్కడ ఉంటాయి చిందరవందరగా కనిపిస్తుంది కానీ ఇల్లు పూర్తయిన తర్వాత అందంగా కనిపిస్తుంది అదే తరహాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి అది పూర్తయితే నగరం సుందరంగా మారుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మట్టిని పూడ్చాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర నగరం మొత్తంగా కొత్త సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా టాయిలెట్లలోని మురుగునీరు బయటకు వెళ్తుంది, సీనరేజి ట్రీట్మెంట్ ప్లాంట్లలో ఆ మురుగునీటిని శుద్ధి చేసి బయటకు విడుదల చేస్తారు, వర్షం నీటిని ఏట్లోకి మళ్లించేందుకు ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థ ఉంటుందని వివరించారు. మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు అభివృద్ధి పనులు జరిగితేనే మధిర పట్టణం అభివృద్ధి చెందుతుంది తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని వివరించారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి... )

ఒక కుటుంబం దెబ్బతింటుందని అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెట్రోల్ బంక్ ఎంట్రీ, ఎగ్జిట్ కు కొద్ది దూరం నుంచి కర్వ్ ఉంటూ ప్రధాన రోడ్డు కలిసే విధంగా అవసరమైన మార్పులు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పెట్రోల్ బంక్ డీలర్లకు సూచించారు. నూతనంగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే సమయంలో ఎంట్రి, ఎగ్జిట్ వద్ద కర్వ్ తో కూడిన రోడ్డు ఉండేలా చూడాలని అన్నారు.పెట్రోల్ బంక్ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లకు దూరంలో ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. పేట్రోల్ బంక్ కు ఇరు వైపులా 100 మీటర్ల దూరంలో రోడ్డుపై బ్లింకర్స్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పెట్రోల్ బంక్ లో పని చేసే సిబ్బంది యూనిఫాం ద్వారా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడంపై ప్రచారం కల్పించాలని అన్నారు.పెట్రోల్ బంకు వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పని సరిగా ఉండాలని, పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి సీపీఆర్ ట్రైయినింగ్ అందించాలని, దానికి అవసరమైన కార్యాచరణ తయారు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెట్రోల్ బంక్ వద్ద సెల్ ఫోన్ వాడక పోవడం, వాహన ఇంజన్ ఆఫ్ చేయడం కీలకమని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు.జిల్లాలో అధికంగా ప్రమాదాలు జరుగుతున్న 50 రోడ్లను గుర్తించి అక్కడ మున్సిపల్, ఆర్ అండ్ బీ,నేషనల్ హైవే, రెవెన్యూ, రవాణా శాఖ సంయుక్తంగా పరిశీలించి ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఓ డి. జగదీష్,డి.ఎల్.ఎం.ఓ. ప్రవీణ్ కుమార్, ఆర్ అండ్ బి డిఈ జి. రాధిక, పౌర సరఫరాల శాఖ కార్యాలయ సిబ్బంది, వివిధ పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట నుంచి రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయ పథకాల ప్రారంభం





(మొదటి పేజీ తరువాయి... )

ప్రదర్శనశాలలను మంత్రులు పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. అనంతరం రైతు మేళాలో పాల్గొన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దివంగత నేత ఎన్టీఆర్ మంజూరుతో సుమారు 35 సంవత్సరాల క్రితం స్థాపించిన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల దేశ విదేశాల్లో నిపుణులను తయారు చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థగా ఎదిగిందన్నారు. ఈ కళాశాల అభివృద్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రూ.8 కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ కళాశాల కంటే మిన్నగా అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ పంట వేసినా పండించే సామర్థ్యం ఉన్న రైతులు ఉన్నారని ప్రశంసించారు.ఆయిల్ పామ్ సాగులో కోకో, మిరియాలు, జాజి వంటి అనుబంధ పంటలను కూడా రైతులు విజయవంతంగా సాగు చేస్తున్నారని తెలిపారు. గిరిజన రైతులు అధికంగా ఉన్న ఈ జిల్లాలో గోదావరి జలాలతో పాటు అధిక ఆదాయం ఇచ్చే ఆధునిక పంటలను సాగు చేసి జిల్లా తెలంగాణకే కాకుండా దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు.రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారని, చిన్న, సన్నకారు, గిరిజన, బీసీ రైతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చొరవతో 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 2047 నాటికి వ్యవసాయ రంగం ద్వారా 400 బిలియన్ డాలర్ల ఆదాయం సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.భారీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం రెండూ రైతులకు అత్యంత ఉపయోగకరమైన పథకాలన్నారు. గతంలో నిలిచిపోయిన యాంత్రీకరణ పథకాలను పునః ప్రారంభించి 50 శాతం సబ్సిడీతో రైతులకు యంత్ర పరికరాలు అందించడం శుభపరిణామమన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.31 లక్షల మంది రైతులకు రూ.101 కోట్ల వ్యయంతో వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు తెలిపారు.ప్రకృతి వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని, రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో నాచురల్, ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఈ సీజన్ లో 148 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందన్నారు. వరి కొనుగోలులో 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంతో పాటు బోనస్ కూడా అందజేస్తున్నామని చెప్పారు.అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ గుమ్మడవెల్లి ప్రాజెక్టు రింగ్ బండ్ నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ముడిపడి ఉన్నందున ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని కోరారు. అశ్వారావుపేటలోని అంకమ్మ చెరువు నుంచి లోతువాగు–దెబ్బతోగు ద్వారా గుమ్మడవెల్లి ప్రాజెక్టుకు నీరు చేరే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించిన భూసేకరణ కొంతవరకు పూర్తై, కొంత పెండింగ్ లో ఉందని పేర్కొంటూ భూ సేకరణను పూర్తి చేయాలని మంత్రులను కోరారు.మూకమామిడి ప్రాజెక్టు ద్వారా 7,675 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, ఈ ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు.జిల్లా కలెక్టర్ జితేష్వి. పాటిల్ జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా వ్యవసాయ శాఖ మంత్రి దిశానిర్దేశంలో పలు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం,బయోచార్ తయారీ వంటి అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. యువ రైతులు ఆధునిక సాంకేతికతతో వ్యవసాయంలోకి రావాలని పిలుపునిచ్చారు.వ్యవసాయ యాంత్రీకరణను సమర్థవంతంగా వినియోగించుకొని రైతులు సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కంటే ఎక్కువ ఆదాయం సంపాదించే అవకాశం ఉందన్నారు. సమీకృత వ్యవసాయాన్ని అవలంబించాలని, ములకలపల్లి మండలం మొరంపల్లి బంజర గ్రామంలో మహిళలు సమీకృత వ్యవసాయం ద్వారా అధిక లాభాలు సాధిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమానికి పీజేటీఎస్ ఏయూ,కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీలు జానయ్య, రాజిరెడ్డి, టీజీ ఆయిల్ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వ్యవసాయశాఖ ప్రధాన కార్య దర్శి సురేంద్రమోహన్, వ్యవసాయశాఖ సంచాల కులు గోపి, ఉద్యాన శాఖ సంచాలకులు,టీజీ ఆయి ల్ఫెడ్ ఎండీ ఎండీ శ్రీమతి యాస్మిన్బాషా హాజరు అయ్యారు.సమావేశంలో టీజీ ఆయిల్డ్ బోర్డు సభ్యుడు ఆలపాటి రామచ ంద్రప్రసాద్, త దిత రులు పాల్గొన్నారు.

## జనవరి 30 లోపు ఫౌండేషన్ కోర్సు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు సమర్పించాలి

(మొదటి పేజీ తరువాయి... )

సాధించి ఉండాలని అన్నారు.అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్షకు http://tsstudycircle.co.in వెబ్ సైట్ లో జనవరి 30 లోపు దరఖాస్తులు సమర్పించా లని,ఫిబ్రవరి 8న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగు తుందని, ఇతర వివరాలకు 9866726277, 7981988667 నెం బర్ నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నేలకొండపల్లి, జనవరి 9 ప్రజా జ్యోతి:** మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరా ను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ జి రవి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... బుద్ధారంసబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు మరియు చెట్ల కొమ్మలు నరికివేయటం కారణంగా కరెంట్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. బుద్ధారం రాయగూడెం మంగాపురం గ్రామాలలో విద్యుత్ కు అంతరాయం కలగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావునా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## యూరియా విక్రయ కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

**యూరియా విక్రయాలో పారదర్శకత పాటించాలి**

**ఎరువులు సరఫరా కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు.ఐఏఎస్. గోపి**



**పాలేరు ఆర్.సి జనవరి 9 ప్రజాజ్యోతి** కూసుమంచి మ ండ ల ంలోని చేగోమ్మసొసైటీ కింద ఏర్పాటు చేసిన జీళ్ళచెర్వు ఎరువుల సరఫరా కేంద్రాన్నిరాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు శ్రీ గోపి ఐఏఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వివిధ పంటల్లో యూరియా వాడకం యూరియా నిల్వలు మొదలగు సమాచారాన్నితెలుసుకున్నారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయరాదని , జిల్లాలో యూరియా రైతులకు సరిపడా అందుబాటులో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ విజయకుమార్ , కుసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు రవీందర్, జానీబాబ రైతులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా

- ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్రమోహన్
- భవిష్యత్తులో సహకార సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలు





**సత్తుపల్లి జనవరి09(ప్రజా జ్యోతి)** రైతులకు వ్యవసాయానికి కావలసిన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని,ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అనుబంధ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కే సురేంద్రమోహన్ సత్తుపల్లిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా నిల్వలను తనిఖీ చేసి రైతులకు అందుబాటులో ఉన్నాయని,రైతు ఎటువంటి ఇబ్బంది పడే అవసరం లేదని తెలియజేశారు. యూరియా అమ్మకాలపై తనిఖీ చేశారు. అనంతరం డిసిసిబి బ్యాంక్ ని పరిశీలించి పంటరుణాలు, పాడి గేదెల రుణాలు,గృహ రుణాలను పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ భవిష్యత్తులో డిసిసిబి బ్యాంకుల నుండి మరెన్నో సౌకర్యాలు సదుపాయాలు ఏర్పాటు చేస్తామని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, డి సి ఓ గంగాధర్, బ్యాంక్ సీఈఓ ఆదిత్య, ఏ డి ఏ శ్రీనివాస్ రెడ్డి, ఏవో శ్రీనివాసరావు, బ్యాంక్ మేనేజర్ కిషోర్ కుమార్, పిఎసిఎస్ సీఈఓ వీరస్వామి, విజయ్, రైతులు చల్లగుండ్ల కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## పలువురు నేతలు పరామర్శ



**నేలకొండపల్లి, జనవరి 9 ప్రజా జ్యోతి** :ఇటీవల మాతృవియోగం కు గురైన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్యను శుక్రవారం పలువురు పరామర్శించారు. మండలం లోని ముజ్జుగూడెం తన నివాసం కు వెళ్లి మృతురాలు అచ్చమ్మ చిత్ర పటం కు పూలమాలల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యుల ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో వివిధ పార్టీల నాయకులు రావెళ్ల కృష్ణారావు, చిత్తూరు శ్రీను. మాదాసు శ్రీనివాసరావు, పాగర్తి సుధాకర్, కడియాల నరేష్ తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి సందర్భంగా కారేపల్లిలో క్రికెట్ టోర్నమెంట్



**కారేపల్లి, జనవరి 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఐదు మండలాల స్థాయి.. క్రికెట్ టోర్నమెంట్ సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ టోనీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ను ఉద్దేశించి అతిధులు మాట్లాడుతూ ఇంతటి చక్కటి టోర్నమెంటును నిర్వహిస్తున్నటువంటి టోనీ యూత్ కి ప్రత్యేక ధన్యవాదాలు, ఆటలు అనేవి మానసిక ఉల్లాసానికి, శారీరక పట్టుత్వానికి,ఆరోగ్యం కరమైనవి, స్నేహభావం, సమానత్వానికి ప్రతీకలని వారు పేర్కొన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుమారుడు విగ్నేష్ నాయక్, సింగరేణి సీఐ ఎన్ సాగర్, ఎస్సై బి గోపి, తాసిల్దార్ ఏ.రమేష్, ఎంపీ ఓ రవీంద్రప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకురాలు పగడాల మంజుల, ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి, భాగ్యనగర్ సర్పంచ్ బానోత్ హిరలాల్, నాయకులు ఉమాశంకర్, సర్పంచ్ మత్రు, ఆధర్ల రాములు, ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు సర్పంచ్,ఉప సర్పంచ్ అభినందించిన తుమ్మల యుగంధర్

- ప్రజలకు మంచి పాలన అందించండి... గుర్తుండి పోయేలా అభివృద్ధి కార్యక్రమాలు చేయండి యుగంధర్



**సత్తుపల్లి జనవరి 09 (ప్రజా జ్యోతి):** ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అయినంపూడి శ్రీనివాస రావు, ఉ ప స ర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి నీ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ను అశ్వరావుపేట వ్యవసాయ క్షేత్రంలో వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఆయన అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు ఏరి కోరి మంచి పాలన అందిస్తారని మిమ్మల్ని గెలిపించుకున్నారు కాబట్టి, ప్రజలకు గుర్తుండే విధంగా, ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ పథకం అదే విధంగా, పరిపాలన అందించాలని, అభివృద్ధి విషయం లో మంచిగా ఉండాలని వారికి సూచించారు. సమస్యలేని కొత్తూరు గ్రామం గా తీర్చిదిద్దాలని తెలిపారు.

## కారేపల్లి జిన్నింగ్ మిల్ లో అగ్ని ప్రమాదం





**కారేపల్లి, జనవరి 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని అప్పాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల జిన్నింగ్ మిల్లులో శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ అగ్ని ప్రమాదం గురించి సిసిఎస్ సీనియర్ కమర్షియల్ ఆఫీసర్ గురురాజు కులకర్ణి, మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్, మిల్లు యాజమాన్యం రాహుల్ మాట్లాడుతూ ఈరోజు జరిగిన అగ్ని ప్రమాదంలో మిషనరీ కన్వీర్ బెల్టు లింటు క్లియర్ వల్ల అగ్ని ప్రమాదం జరిగింది. ఈ అగ్రి ప్రమాదంలో మిషనరీ కి గాని మిల్లుకు గాని ఎలాంటి భారీ నష్టం జరగకుండా సిబ్బంది అందరమూ కలిసి మంటలను అర్పించాము, అగ్ని అగ్నిమాపక కేంద్రం వాహనం వచ్చి మంటలు పూర్తిగా ఆర్పీయడం జరిగింది. ఈ ప్రమాదంలో స్వల్ప ఆస్తి నష్టం మాత్రమే జరిగిందని వారి పేర్కొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐజేయు లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వాలి
- టి యు డబ్ల్యూ జే రాష్ట్ర, జిల్లా నాయకులు



**కారేపల్లి, జనవరి 9, ప్రజా జ్యోతి:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐజయు లక్ష్యమని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణ అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గంగమ్మ గుడి వద్ద గల కమ్యూనిటీ హాల్ నందు శుక్రవారం టీయూడబ్ల్యూజే మండల మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు తాత శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో టీయూడబ్ల్యూజే కి సంబంధించి మొదటి మండల మహాసభ కారేపల్లి లో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యూనియన్ను బలోపేతం చేసేందుకు మండల కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు. ఐక్యతతో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు యూనియన్ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టులు తమ ప్రధాన సమస్యలను పరిష్కరించుకోవడంలో ఐజెయు ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం కొనసాగిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్క విలేఖరికి అక్రిడేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని కోరారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి సమాజంలో ఎన్నో సమస్యల పరిష్కారానికి విలేకరులు చేస్తున్న కృషిని కొనిఆడారు. సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమైంది అన్నారు.అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు అదేవిధంగా జర్నలిస్టులకు అన్ని ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేలా హెల్త్ కార్డులు ఇవ్వడంతోపాటుఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించాలన్నారు. జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాసరావు,జిల్లా ఉపాధ్యక్షులు తాత శ్రీనివాసరావు గారి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు ఏపూరి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొత్తూరు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కొండపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి బానోత్ బాలు, సహాయ కార్యదర్శి తేళ్ళ శ్రీనివాసరావు, గూగులోత్ కళ్యాణ్, సురేష్, నాగేశ్వరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల త్రివేణి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు భోగి పళ్ళను పోసి ఆశీర్వదించారు.విద్యార్థినులు చక్కని రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బిళ్ళను పెట్టి గొబ్బి పాటలు పాడారు.విద్యార్థులు రకరకాల వేషధారణలను ధరించి పండగ సంబరాల్లో పాల్గొన్నారు.పాలు పొంగిచ్చి పొంగళ్లను చేశారు. పిల్లల తల్లిదండ్రులలో, పురుషులకు గాలిపటాల తయారీలో ,మహిళలకు రంగవల్లుల పోటీ నిర్వహించి విజేతలుగా నిలిచిన తల్లిదండ్రులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులకు పంటలన్నీ చేతికొచ్చి చక్కని ఆనందంగా వేడుకలు చేసుకోవడమే సంక్రాంతి అని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం ఉత్తరాయణంలోనే జరుగుతుందని ఇది ఎంతో పవిత్రమైన కాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యా




సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న,ముస్తఫా,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్,సందీప్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైరాలో మోటర్ వాహనాల తనిఖీలకు.. బ్రేక్.!

- మారుమూల బోనకల్లు తరులుతున్న వైనం..
- వైరా నుండి తరలించడానికి వీల్లేదని సిపిఎం ఆందోళన



**ఖమ్మం – వైరా జనవరి 9 ప్రజా జ్యోతి :** వైరాలో రెండున్నర దశాబ్దాలకు పైగా వాహనదారులకు సేవలందించిన ఎం వి ఐ కార్యాలయాన్ని బోనకల్లు తరలించడానికి ప్రయత్నాలు కొనసాగించడంతో వైరా ప్రాంత మోటార్ వాహనదారుల్లో ఆందోళన అలుముకొంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1998లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మధిర సిపిఎం ఎమ్మెల్యేగా ఉన్న వెంకట నరసయ్య కృషితో ఎం వి ఐ కార కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అప్పట్లో ఖమ్మం సత్తుపల్లి అశ్వరావు పేట కొత్తగూడెం భద్రాచలం పట్టణాల్లో మాత్రమే మోటర్ వెహికల్ కార్యాలయాలు ఉన్నాయి. నిత్యం వందలాది వాహనాలతో రద్ది పెరుగుతున్న వైరా ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని సుమారు 8 మండలాల కేంద్ర బిందువైన వైరాలో మోటర్ వెహికల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అప్పటి నాయకులు, అధికారులు ఆలోచించి భవనాన్ని నిర్మించారు. అయితే ఇప్పుడు ఎర్రిపాలెం, మధిర ప్రాంత వాహనదారులకు వైరా రావటానికి దూరం అవుతుందనే నెపంతో వైరా నుండి బోనకల్లుకి బదిలీ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆసక్తితోనే కార్యాలయం మార్పు జరుగుతున్నట్టు తెలిసింది. స్థానిక వైరాఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కార్యాలయ బదిలీని అడ్డుకోవాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ నాయకులు శ్రేణులు శుక్రవారం కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఆ పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూఖ్య వీరభద్రం పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర హైవే, జాతీయ హైవే రహదారులతో మిళితమైన, జంక్షన్ గా ఉన్న వైరా, వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం అన్నారు. వేల సంఖ్యలో వాహనదారులకు అందుబాటులో ఉన్న ప్రాంతాన్ని కాదని, మారుమూల మండల కేంద్రానికి తరలించడం సోషనీయమన్నారు. భట్టి వికలాకాలో ఉండాలనే ఉద్దేశంతోనే కుట్రపూరితంగా ప్రజల అవసరాలను ఫణంగా పెట్టి తన నియోజకవర్గానికి తరలిస్తున్నారని విమర్శించారు. 6 గంటలు దాటితే బస్సు కూడా దొరకని బోనకల్ కు తరలించడం అంటే ప్రజలను ఇబ్బంది పెట్టడమేనని వీరభద్రం అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి భట్టి ఆలోచనలు, విరమించుకోవాలని వీరభద్రం కోరారు. ప్రజా అవసరాలకు వ్యతిరేకంగా బలవంతంగా తరలించాలనుకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సుంకర సుధాకర్, అమరనేని కృష్ణ, మహిళా సంఘం నాయకులు, యువజన సంఘం నాయకులు, సిపిఎం శ్రేణులు పాల్గొన్నారు.

## కారేపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో ఏక రూప దుస్తుల పంపిణీ



**కారేపల్లి, జనవరి 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రం కారేపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం సర్పంచ్ మేదరి వీర ప్రతాప్(టోనీ), ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్. దయామణిల ఆధ్వర్యంలో ప్రీ–స్కూల్ పిల్లలకు ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న పౌష్టికాహారం తప్పక వినియోగించుకోవాలని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తనయుడు విఘ్నేష్ నాయక్ , ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి,వార్డు మెంబర్లు బొందల సుష్మ, తొగర లింగమ్మ, అహ్మద్ యాకూబ్ అలీ, రావుల రాజశేఖర్, ఎ. సరోజ, సెక్టార్ సూపర్వైజర్ జి. రాధమ్మ , అంగన్వాడీ టీచర్లు బేబీ, రజిని, లక్ష్మి, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు .

# ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి రాజగోపాల్ ను కలసిన టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) నేతలు

- జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశాన్ని జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి ద్వారా తెలుసుకున్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపుల అంశంలో నెలకొన్న అనిశ్చితిపై న్యాయ సహకారం అందించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ – హెచ్–2843) జిల్లా కమిటీ బృందం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి.రాజగోపాల్ ను ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి. రాజగోపాల్ కు ముందస్తు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ భేటీలో జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు మంజూరైన ఇండ్ల స్థలాల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తీవ్ర అనిశ్చితిని సృష్టిస్తున్నాయని జడ్జి దృష్టికి తీసుకువచ్చారు .హైదరాబాద్ లో న్యాయ నిపుణులు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై చేసిన సూచనలు, సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా ఉన్న న్యాయపరమైన అంశాలను వివరించి,జర్నలిస్టులకు చట్టపరమైన పరిరక్షణ కల్పించాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి రాజగోపాల్, సుప్రీంకోర్టు తీర్పులు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు వర్తిస్తాయని స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రంలోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, చట్ట పరిధిలో సాధ్యమైన న్యాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజల పక్షాన నిలబడి వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ అంతోటి శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాస రావు, కుంభం రవి కుమార్,కాసోజు శ్రీధర్,సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, సాపవత్ నాగరాజు,చిన్నంశెట్టి రాంబాబు,అమరబోయిన ఉపేందర్,కందరపోయిన నాగకృష్ణ, వంగ పుంగమ గౌడ్, కొండల్, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి,తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా,మల్లెల శిల్ప,రమేష్, గంటేల కుమార్,మందడపు మనోహర్,సురేష్,నరేష్ పాల్గొన్నారు.

## హాల్ మార్క్ కు 15 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** భారతదేశం ప్రపంచ దేశాలకు మేధావులను అందించే కర్మాగారం అని యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.ప్రముఖ అంతర్జాతీయ సంస్థ హాల్ మార్క్ శుక్రవారం తమ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఎంపిక పరీక్షలలో తమ విద్యార్థులు అసమాన ప్రతిభను కనబరచి 15 మంది మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్ గా ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతూ మన ఖమ్మం ఐ.టి. హబ్ లో సేవలు అందిస్తు వివిధ విభాగాలలో నిష్ణాతులను అందిస్తున్న హాల్ మార్క్ సంస్థలో తమ విద్యార్థులు వారధిగా నిలవటం తమపై మరింత బాధ్యతను పెంచిందని వారు అభిప్రాయపడ్డారు.వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట గ్రూప్ డిస్కషన్లో 134 మంది ఎంపిక అవ్వగా, చివరి హెచ్.ఆర్. రౌండ్లో 15 మంది అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 3 నెలల పాటు శిక్షణలో భాగంగా 2.20 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం 3 లక్షల వరకు వార్షిక ఆధాయం పొందుతారని వారు తెలిపారు. ఎంపికైన వారిలో ఎం.బి.ఎ., ఎం.సి.ఎ, బి.టెక్ కు చెందిన వివిధ విభాగాల వారు ఉన్నారని వారు తెలిపారు.ఖమ్మం ఐ.టి. హబ్ లో గత కొన్ని సంవత్సరాలుగా నడపబడుతున్న హాల్ మార్క్ సంస్థ లో తమ కళాశాల విద్యార్థులు ఎంపిక అవ్వడం, హైదరాబాద్ కు పోటీగా ఎదుగుతున్న ఖమ్మం లో తమ కళాశాల విద్యార్థులు తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకోవడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు.అంతర్జాతీయ సంస్థ అయిన హాల్ మార్క్ తమ కళాశాలను ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఎంపికైన విద్యార్థులు ఎం ఎన్ సి సంస్థలకు దీటుగా సేవలను అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో హాల్ మార్క్ సీనియర్ హెచ్.ఆర్. అల్లూరి ప్రశాంతి, డి. శ్రీనివాస్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్పు ఆటల పోటీలను విజయవంతం చేయండి :ఎంఈఓ జయరాజు



**కారేపల్లి, జనవరి 9, ప్రజా జ్యోతి:** ఈనెల 17వ తారీకు నుండి 22 తారీకు వరకు సింగరేణి మండల పరిధిలోని ప్రతి గ్రామపంచాయతీ స్థాయిలో ప్రారంభం కానున్న సీఎం కప్పు టోర్నమెంట్లను విజయవంతం చేయాలని ఎంఈఓ డి. జయరాజు శుక్రవారం అన్నారు. మండలంలో జ్యోతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డి వై ఎస్ ఓ జిల్లా యువజన క్రీడల అధికారి తుంబూరి సునీల్ రెడ్డి, కోచ్ గౌస్, మూర్తి వెంకట్ , టీచర్లు లక్ష్మణ్, కృష్ణయ్య,విజయ్, ఆధార్ ఆపరేటర్ వినోద్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు శాఖ రాష్ట్రస్థాయి పోటీలలో మొదటి బహుమానాన్ని గెలుచుకున్న ఖమ్మం జిల్లా జట్టు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** విద్యుత్ శాఖలోని ట్రాన్స్కో డిస్కాం, వాలీబాల్ పోటీలలో ఖమ్మం జిల్లా జట్టు ప్రతిభా కనపరిచి మొదటి స్థానాన్ని గెలుపొందినది.రెండవ స్థానాన్ని ఆదిలాబాద్ జిల్లా మూడో స్థానం మహబూబ్నగర్ జిల్లాలు గెలుచుకున్నాయి.స్కోరు 25– 14, 25 –17.ఇలా గెలుచుకోవటం ఇది ఐదవ సారి. ఖమ్మం జిల్లా సుపరెడెంట్ ఇంజనీర్ ఈ శ్రీనివాసచారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ ఈ మహేందర్, డిఏ టెక్నికల్ .వి బాబురావు, పలువురు అధికారులు క్రీడా సాంస్కృతిక శాఖ వీరికి అభినందనలు తెలియపరిచినారు.

# శ్రీరాం నగర్ ఎల్ ఐ జి ప్లాట్ల లాటరీ వాయిదా

**ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి అలాట్ మెంట్ లెటర్లు**

**మిగిలిన వాటి కోసం మరోసారి దరఖాస్తుల స్వీకరణ**

**హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** అల్పాదాయ వర్గాల ప్రజలకు అందుబాటులోని ధరల్లో సొంత ఇంటి వసతిని కల్పించాలన్న సంకల్పంతో హౌసింగ్ బోర్డు ప్రకటించిన ఎల్ ఐ జి ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియను అనివార్య కారణాలతో వాయిదా వేశారు.లాటరీ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ జి.వి.రమణా రెడ్డి వెల్లడించారు.స్థానిక శ్రీరాం నగర్ లో సుప్రభాత్ ఇన్ ఫ్రా ప్రాజెక్టు భాగస్వామ్యంతో హౌసింగ్ బోర్డు నిర్మించిన 126 ఎల్ ఐ జి ఫ్లాట్లను అల్పాదాయ వర్గాలకు విక్రయించాలని నిర్ణయించి ఆ మేరకు గత నెలలో నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన లాటరీ ప్రక్రియ శనివారం జనవరి 10 నిర్వహించాల్సి ఉండగా దానిని వాయిదా వేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫ్లాట్ల కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న 23 మందిలో నిర్దేశిత అర్హత ఉన్న వారికి ఫ్లాట్లను కేటాయిస్తామని, అయితే ఫ్లాట్ నెంబరుకు సంబంధించిన వివరాలను లాటరీ ద్వారానే వెల్లడిస్తామని ఆయన వివరించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఎలాంటి భయాందోళనలకు లోను కావల్సిన అసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాథమికంగా ఫ్లాట్ కేటాయించినట్లుగా లెటర్ కూడా ఇస్తామని ఆయన వివరించారు.




**రహదారి కోసం గోడలు కూల్చివేత**

ఇదిలా ఉంటే ఈ ప్రాజెక్టులో ఎల్ ఐజి వర్గాల కోసం నిర్మించిన ఫ్లాట్లకు రాకపోకలకు అంతరాయం కలిగేలా నిర్మించిన ప్రహారీ గోడలను శుక్రవారం నాడు అధికారులు కూల్చి వేశారు. దీంతో ప్రస్తుత సుప్రభాత్ వెంచర్ నుంచే ఎల్ ఐజి బ్లాకులకు మార్గం సుగమం అయ్యింది. వాస్తవంలో ఈ ప్రహారీ గోడలు, రోడ్డు విషయంలోని వివాదం కారణంగానే ఎల్ ఐ జి ఫ్లాట్ల కొనుగోలుకు ప్రజలు ముందుకు రాలేదు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం నాడు గోడలను తొలగించి రహదారిని క్లియర్ చేశారు. ఎల్ ఐ జి ఫ్లాట్ల కు సంబంధించిన కీలకమైన రోడ్డు సమస్య పరిష్కారమైనందున , వీటి కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చే వారికి మరో అవకాశం ఇచ్చేలా, దరఖాస్తులను స్వీకరించడంతోపాటు, లాటరీ ద్వారా కేటాయించే ప్రక్రియ కూడా చేపడతామని చీఫ్ ఇంజనీర్ తెలిపారు. ఇందుకు సంబధించిన షెడ్యూల్ ను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన వివరించారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫాం పంపిణీ

**ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బానోత్ బిక్షం నాయక్**



**పాలేరు ఆర్.సి జనవరి 9 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని గురువాయి గూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ బిక్షం నాయక్ పాల్గొని చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్కార్ పాఠశాలతో సమానంగా అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఏకరూప దుస్తులు అమలు చేయడం శుభ పరిణామం అన్నారు. చిన్నపిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడి టీచర్లు తల్లి వంటి వారిని పిల్లలను ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని అంగన్వాడి సెంటర్లో మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇలా దుస్తులు అందించడం వలన పిల్లల్లో సామాన్యత్యం, ఆత్మవిశ్వాసం పంచడంతో పాటు హాజరు శాతం మెరుగు పడుతుందన్నారు. కాబట్టి పిల్లల్లో క్రమశిక్షణ, చక్కటి నడవడిక నేర్పించే విషయంలో అంగన్వాడి టీచర్లు మరింత బాధ్యతగా వివరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పందిరి సంపత్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ బానోత్ సతీష్, దుర్గారావు, రమాదేవి, పద్మ, పంచాయతీ కార్యదర్శి పాల్తీయ కుశ, అంగన్వాడి కూసుమంచి సెక్టార్ సూపర్వైజర్, టీచర్స్ వెంకటలక్ష్మి, సునీత, వెంకటరమణ, ఏందిరా, సతీష్, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరబాబు మరణం తీరని లోటు:బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



**పాలేరు ఆర్.సి జనవరి 09 ప్రజాజ్యోతి:** మంచితనానికి మారుపేరుగా నిలిచిన గోపె వీరబాబు(డిస్కోరాజా)మరణం కుటుంబానికి తీరని లోటని బిజెపి జిల్లా నాయకులు,వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు.కూసుమంచి మండల కేంద్రానికి చెందిన వీరబాబు అనారోగ్యంతో బాధపడుతూ వారి స్వగృహంలో తుది శ్వాస విడిచారు.ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అధైర్య పడొద్దని మనో ధైర్యం కల్పించారు. అనంతరం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సినీ నటుడు చిరంజీవికి వీరాభిమానిగా ఉన్న వీరబాబు చదువుకునే రోజుల్లో పెద్దల పట్ల గౌరవంతో మెలిగేవారని తెలిపారు.ప్రతి ఒక్కరితో స్నేహ పూర్వకంగా కలిసి మెలసి ఉండేవారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ పార్టీస్ నాయకుడు,వార్డు సభ్యులు అర్వపల్లి ఉపేందర్ గౌడ్, టీడీపీ నాయకులు అడపా శివ,ఉపేందర్,పిట్టల వేణు,నలగాటి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో యూనిఫాం అందజేత

**ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బాదవత్. అనూష సైదులు**





**పాలేరు ఆర్.సి జనవరి 9 ప్రజాజ్యోతి** అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని గైగొల్లపల్లి సర్పంచ్ బాదవత్ అనుషా సైదులు అన్నారు. మంచి మండల పరిధిలోని గైగోల్లపల్లిగ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ అనుషా, ఉప సర్పంచ్ జిల్లా లింగయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పావతి సెక్రెటరీ చంటి, పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచులకు అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అంగన్ వాడీ కేంద్రాల బలోపేతంలో భాగంగా విద్యార్థులందరూ ఏకరూప దుస్తులతో ఉండాలనే ఉద్దేశంతో యూనిఫాం అందించిందని తెలిపారు. గ్రామంలోని పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. విద్యార్థులకు మానసిక ఆనందం కోసం అనేక రకాల ఆటలు, పాటలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాలలో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలకు పంపించడం వల్ల పిల్లలకు పాఠశాల అంటే భయం పోతుందని తెలిపారు. ప్రాథమిక దశలో వారికి విద్యాబోధన సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్పావతి, గైగొల్లపల్లి సర్పంచ్ అనుష, ఉప సర్పంచ్ లింగయ్య ,అంగన్వాడి టీచర్లు గుగ్గిళ్ళ యశోద, టి పద్మ, శారదా, బువ్వమ్మ , రుక్మిణి, ఆశా కార్యకర్తలు భాగ్యమ్మ రాములమ్మ ,గ్రామ దీపిక లలిత,ఏ ఎన్ ఎం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 25మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పేదలకు రూ.7,65,000 మేరకు లబ్ధి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని ఆదుకునేందుకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్ )నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ. 7,65,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో..కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవీ ప్రసన్న, తదితరులుతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరేలా, ఆరోగ్య భరోసా లభించేలా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.